
# మానవ పదార్థం




అక్కడిదాకా తీసుకొచ్చి, ఆ వ ంటి మీదున్న పల్చటి అచ్ఛాదనని క డా తీసేసి ఆ నలుగురికీ సమర్పించ ను. నలుగురి మధ్యా పూర్తి నగ్నంగావు ది.


పెద్ద మనిషి తరహాగా, ఓ్ప్ర ఫైడ్‌గా వుండాలి కాబట్టి వాళ్ళెవరూ తక లిగా, అలగా అటువేపు తొందర పడ లేదు. విందుగా వున్న వేపు... ను గా మెరుస్తున్న వేపు తృప్తిగా చూ ను న్నారు ఆ ముగ్గురూ...

చివరికి నలుగుర్లో పెద్దగా త్రి... అధి కారంలో పెద్దవాడు అయిన క త్రి వెయ్యికాపి సున్నితంగా, సుతార గా రెండువేళ్ళతో చేతిలోకి తీసుకున్నా ను. ఆయన తర్వాత మిగిలిన యిద్ద రూ అలాగే... అదే పనిచేశారు. చి రికి

**పదార్థానికి అనుభూతి వుండదు వుండనా వుండదు!!**

**వి. రాజారామమోహనరావు**






మొహమాటంగానే తనూ వో రెయ్యి వేశాడు విశ్వనాధం...
తప్పనిసరై... వో జీవితావరానికి చిక్కుకుపోయి వాళ్ళకి ఆ పాటిస్తున్నాడు విశ్వనాధం.

అంతకు ముందు ... అంత సుందరంగా తెచ్చి సెలిఫిన్ కవర్ అచ్ఛాదన విప్పి అక్కడ పెట్టిన ప్లేటు జీడిపప్పు అయిపోయింది. పూర్తి శాఖాహారి అయిన శాస్త్రిగారు జీడిపప్పే తింటున్నాడు. కూడా వున్న యిద్దరూ కూడా దాన్నే మాంసాహారంలా భుజిస్తున్నారు... ప్లేటు తెస్తే అయిదు నిముషాలు దాటడంలేదు. విశ్వనాధం చేతులుకట్టుకు చూస్తున్నా ప్లేట్లు అయిపోతూనే వున్నాయి.

"దీని దుంపతెగా... భలేరుచిగావుంది. మరో ప్లేటు తెమ్మనవోయి..." అన్నాడు శాస్త్రి గ్లాసందుకుంటూ...

"అలాగేనండి..." అన్నాడు విశ్వనాధం వినయంగా...అక్కడి పరిస్థితికి మనిషి, మనసు యిరుకున పడుతున్నా, వడ్డీకి అప్పు తెచ్చినడబ్బు కరిగిపోతున్నా విశ్వనాధం వినయంగానే వున్నాడు. విధేయుళ్ళాగే ప్రవర్తిస్తున్నాడు.

అయినా అతనిలోని మధ్యతరగతి ఆర్థిక హృదయం మధ్య మధ్య తలెత్తి గోలెత్తుతూనేవుంది. మెదడుకి లెఖ్ఖల సంకేతాలు పంపుతోంది. ఒక్క జీడిపప్పు ప్లేటుతో యింట్లో రెండోవాడికి వారంరోజుల పాలొస్తాయని ... మరో ప్లేటుతో యింటావిడ రోగానికి రెండు రోజుల మందులొస్తాయని... యిలా... ఏవేవో పిచ్చిలెఖ్ఖలు తడుతూనేవున్నాయి.


ఆ బార్‌లోని శాకాహార పదార్థాలన్నిం టిలోకి ఖరీదైంది ఆ స్పెషల్ జీడిపప్పు. అందంగా కనపట్టానికి ఒకే సైజు జీడిపప్పు గుళ్ళని అతిజాగ్రత్తగా ఎంచుకుని ఎక్కువ, తక్కువ కాకుండా వుప్పూ, కారం... మంచి నెయ్యిలతో కలిసి ... ఆ బార్ పేరు నిలబెట్టటానికి ప్రత్యేకంగా తయారు చేసిన మంచింగ్ మెటీరియల్ అది..

నోటిదాకా వెళ్ళి...పళ్ళ మధ్యనలిగే వరకూ... ఆ జీడిపప్పుకి మంచి గిరాకీ

**With Best Compliments From :**

SREE LAKSHMI ENTERPRISES
BLOCK MAKERS
MUSEUM ROAD, VIJAYAWADA-520 002
PHONE : 77869

SREE LAKSHMI ENTERPRISES
BLOCK MAKERS
31-32-74 DABAGARDENS, OPP: MANORAMA LODGE
VIASAKHA PATNAM - 20




వుంద... దానిపట్ల అందరికీ జాగ్రత్త వుంది.

ఆ జీడిపప్పు అంతరంగ కథనం తెలియక పోయినా... దాని రేటు తెలిసిన విశ్వనాథం... 'యింత ఖరీదైన పప్పుని నిమిషాల మీద నమిలేస్తున్నారు... కొంచం నెమ్మదిగా తింటే బావుణ్ణు...' అనుకున్నాడు.

మళ్ళీ జీడిపప్పొచ్చింది. తప్పని సరిగా పార్టీ లిచ్చే చాలా మందిలాగే విశ్వనాథం తప్పని సరిగా నవ్వుతు న్నాడు. 'ఆ జీడిపప్పు ఎవరివేళ్ళ మధ్యా నలక్కుండా ఎంత ఎక్కువసేపు ఆరోగ్యంగా ఆప్లేట్లో వుంటే అంతబావుణ్ణు... అనుకున్నాడు విశ్వనాథం.

ఆ నిమిషాన జీడిపప్పు బంగారంలా వుంది విశ్వనాథానికి...

* * *

మల్లయ్య కాంపౌండ్ కొచ్చి పదినిముషాలైంది. ఆరోజు ఎన్నితిప్పలు పడ్డా, ఎంత యాతనపడ్డా కాంపౌండ్ కొచ్చే టప్పటికి రెండు రూపాయలే మిగిలాయి. ఆ రెండూ యిచ్చి సీసా తెచ్చుకుని కూచున్నాడు...ఓగుక్క తాగాడు...


గుక్క కి, గుక్క కి మధ్య నంజుడికీ కావాలి...డబ్బుల్లేవు... చుట్టూచూశాడు మల్లయ్య...తనకి చనువైన ముఖం ఏదీ లేదు... తెలిసున్న ముఖాలు ఒకటి రెండున్నా వాళ్ళెవరూ మల్లయ్యతో కలవరు. చాలా మందిలాగే మల్లయ్య మొరటుతనమంటే వాళ్ళకీ భయమే...

మరో గుక్క తాగి యింక లాభం లేదనుకున్నాడు మల్లయ్య... మందు లోకి ఏదో ఒకటి కావాలని నిశ్చయించు కుని..."ఒరే ఎల్లిగా... యిట్రారా..." అని పిలిచాడు...

పదేళ్ళ ఎల్లిగాడు పరిగెట్టుకొచ్చాడు. వాడా కాంపౌండ్ కి క్లీనర్...సప్లయిర్. బాయ్... యిలా అన్నీను...


"ఎల్లి సీకుల్ట్రారా..." అన్నాడు మల్లయ్య... సీకులకి పైసలిమ్మన్నట్టు చెయిచాపాడు ఎల్లిగాడు.


# UNI-WASH
HOME LAUNDROMAT




- Saves 40% on detergents
- Precision impeller — doesn't te[illegible] your clothes
- Fully fibreglass body — Rust & [illegible]ock proof
- Washes, rinses & dries in just 1[illegible]nts.

హోల్‌సేల్, రీటైల్
నగదు మరియు
సులభ వాయిదాల
కొరకు
సంప్రదించండి




రాజ్‌కమల్ ఎలక్ట్రానిక్స్
చిక్కడపల్లి, పోస్టాఫీసు దగ్గర
హైదరాబాదు
ఫోను: 61989

రాజ్ కమల్స్
రాజగోపాలాచారి రోడ్
జైహింద్ టాకీస్ రోడ్
విజయవాడ
ఫోను: 63959




"నీయవ్వ... ఎల్లరా... రేపిస్తా .. ఖాన్‌కిచెప్పి తీసుకురా..." అన్నాడు అసహనంగా మల్లయ్య.

మల్లయ్య మరో గుక్క వేసే లోపే ఎల్లిగాడు తిరిగొచ్చాడు. "ఖాన్ సీకులు యివ్వడంట... యిప్పటికే నువ్వు మూడు రూపాయలివ్వాలంట.." అన్నాడు.

"పోన్లే అవ్వ దగ్గరకెళ్ళి మిర్చిబజ్జీ తే" అన్నాడు

మల్లయ్యకి అక్కడా బాకీయే.. అక్కడ్నించి ఎల్లిగాడు వుత్త చేతుల్తోటే వచ్చాడు.

"ఛీ యెదవనాకొడక... ఏంచెప్పినా తేలేవు... ఎల్లి మన పక్కకొట్లో కారం పప్పేనా తీసుకురా..." అన్నాడు మల్లయ్య విసుగ్గా

"పైసలివ్వందే ఎవర్త్రారేంటి... నేను ఎల్లను... తిరిగి తిరిగి కాళ్ళు పీకుతున్నాయి..." అన్నాడు ఎల్లిగాడు.

"ఏంది... ఎల్లవా..." అన్నాడు మల్లయ్య

"పైసలియ్యి... ఎల్తా" అన్నాడు ఎల్లిగాడు చెయ్యి చాపి...

చాపిన వాడిచెయ్యి చూడగానే తిక్క రేగింది మల్లయ్యకి.


"ఒదిరా... పైసల్లేందే ఎల్లవా..." అని యీడ్చి ఒకటి కొట్టాడు ఎల్లిగాడ్ని.

"నేనేంచేశా... నన్నుకొడతావు... నీయవ్వ" అంటూ ఏడుస్తూ అక్కడ్నించి వెళ్ళిపోయాడు ఎల్లిగాడు. అప్పుడప్పుడు అలా తన్నుల్తింటం ఎల్లిగాడికి ఆ కాంపౌండ్‌లో అలవాటే... దెబ్బతగిలినప్పుడు ఏడవటం... పదిపైసలు పావలా టిప్పు దొరికినప్పుడు నవ్వటం కొన్నేళ్ళుగా వాడిబతుకై పోయింది.

రోజుకి పధ్నాలుగు గంటలు పని చేసే ఎల్లిగాడి జీతం నెలకి యిరవయి రూపాయలు.. ఆ యిరవయి అమ్మా నాన్నా తీసేసుకుంటే వాడికి మిగిలేవి టిప్పులే...

ఎల్లిగాడ్ని కొట్టాక మరీ తిక్కగా వుంది మల్లయ్యకి. తనచేతకానితనం తెలుస్తోంది. మరికాస్త తాగినా మనసు కుదుటపడలేదు. మందుబాగానే వున్నా






నోరు చేదెక్కినట్టుంది.

యింకా స్పేపటికి మనసుని. కోపాన్ని చంపుకుని కూచున్న చోటునుంచి లేచాడు. జంకుతూనే, సిగ్గుపడుతూనే సీకుల ఖాన్ దగ్గరకెళ్ళాడు... "యివ్వాళ ఒక్క రోజుకేయియ్యి... రేపిచ్చేస్తా ఖాన్ భాయ్..." అని బతిమాలాడు మల్లయ్య...

ఒక్కసారి యివ్వనంటే యింక చచ్చినాయివ్వడు ఖాన్. ఆసంగతి మల్లయ్యకు తెలుసు... అయినా బతిమాలాడు. ఖాన్ ఏమంటాడో అని ఆత్రంగా చూస్తున్నాడు.

"రేపిచ్చేయాల.../ సీకులు తక్కు వున్నాయి... కావాలంటే మటన్‌కర్రీ తీసుక్కో..." అన్నాడు ఖాన్...

మహాభాగ్యం అనిపించింది మల్లయ్యకు. ఖాన్ ఆకులో చుట్టిన మాసం ముక్కని తెచ్చుకుని... తిరిగి సీసావగ్గర కూర్చున్నాడు.

కొద్ది, కొద్దిగా తింటూ... గుక్క మీద, గుక్క తాగుతుంటే మల్లయ్యకి తిరిగి ప్రాణం వచ్చినట్టుంది... చేతిలోని ఆచిన్న మాసం ముక్క...గొప్ప నిధిలా వుంది...

ఎల్లిగాడు ఏడుపు ముఖంతో అటూ ఇటూ తిరుగుతున్నా, మల్లయ్య పట్టించుకోలేదు...

అవసరార్థమే అయినా విశ్వనాథానికి జీడిపప్పు బంగారమనిపించింది... మల్లయ్యకి చిన్న మాంసం ముక్క పెద్ద నిధిలా తోచింది.

అంతఅవసరం లేకపోయినా చాలా మందికి చాలా పదార్థాలు చాలా గొప్పగా వుంటున్నాయి...

మోడరన్ సొసైటీలో మనిషి నిర్ణయించినరేటుకి ప్రతి పదార్థం దొరుకుతోంది. కొన్నిచోటేనా రేటును మించిన విలువ చాలా పదార్థాలకుంటోంది.

కానీ పదార్థాల్లాగే వాడుకలో కొన్ని శరీరాలున్నాయి... పది పన్నెండేళ్ళు మించని అవి రోజుకి పధ్నాలుగు గంటల చాకిరీ చేస్తాయి.

అలాగే మరికొన్ని ఆడ పదార్థాలున్నాయి. శరీరం, ఆత్మ, సిగ్గు, భయం... వీటన్నింటిని పణంపెట్టి చీకటి సందుల్లో రాత్రంతా శ్రమిస్తాయి.

కొనవూపిరితోవున్న ముసలాళ్ళు చాకిరి చేస్తారు.

తిండిలేక పసివాళ్ళు చచ్చిపోయినా.. ఆడవాళ్ళు కుళ్ళిపోయినా వందలూ, వేలూ జనం ఆహుతులవుతున్నా మనకి కొత్తన్యూస్ కాదు...

జీడిపప్పుకున్న విలువ, జీడిపప్పు అందించే మనిషికి లేదు... చిన్న మాంసం ముక్కకున్న విలువ వోపసి వాడికి లేదు... మంచానికి, హోటల్ గదికి వున్నవిలువ వొళ్ళమ్ముకుంటున్న ఆడదానికిలేదు...

ముసలి... పడుచు... ఆడ... మగ... యిలా వీటికి తేడాలేదు... వుండాల్సిన విలువలేకపోయినా... కనీసం సరైన రేటు లేకపోయినా... అవి నోరెత్తే పరిస్థితి లేదు.

యినుము... సిమ్మెంట్... కారు... ఫ్రిజ్... వీటికిస్తున్న విలువ ఆపదార్థానికి యివ్వకపోయినా మనకి బాధలేదు. మన నాగరికతకి ఏం యిబ్బందిగాలేదు... మన ప్రగతికేం కొదవ లేదు...

కొన్నాళ్ళకి జనాభా లెక్కల్లో ప[illegible]లూ, శవాలు చేరినా అన్ని దరిద్రాల్లాగ ఆదరిద్రం మనకి మామూలుగానే వుంటుంది... మరికొన్నాళ్ళకి అలవాటైపోతుంది. ⊚

